క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

రాచర్ల: మండలంలోని గౌతవరంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ గురువారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పాల్గొంటారని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మండలంలోని జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మిరియంపల్లిలో కూడా..

త్రిపురాంతకం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం మండలంలోని మిరియంపల్లిలో జరుగుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి తెలిపారు. మండలంలోని మిరియంపల్లిలో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని చెప్పారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు హాజరు కావాలని పోలిరెడ్డి కోరారు.

నేడు మండల పరిషత్ సమావేశం

కొనకనమిట్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు, సొసైటీ చైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్‌లు, కో ఆప్షన్ సభ్యులు హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

ఉత్తమ అధికారులకు సన్మానం



అధికారులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

అర్ధవీడు (కంభం): ఉత్తమ అధికారులుగా ప్రశంసాపత్రాలు అందుకున్న అర్ధవీడు మండలంలో పని చేస్తున్న అధికారులను గురువారం ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఉద్యానవన శాఖ అధికారి శ్వేత, ఎలక్ట్రికల్ ఏఈ నారాయణరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఖాదర్ వలి, అర్ధవీడు సర్పంచ్ వసంతమ్మను ఎంపీపీ మేడూరి వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. తహసీల్దార్ ఉమారాణి, జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణలు పరిశీలించిన అధికారులు

గిద్దలూరు రూరల్: సగిలేరు సప్లయి చానల్ కట్టను రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎలాంటి అనుమతులు లేకుండా నీరు పోయేందుకు సిమెంటు పైపులు వేస్తున్నారని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో గురువారం ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కలిసి సర్వేయర్‌తో తహసీల్దార్ సీతారామయ్య కొలతలు వేయించారు. సర్వేయర్ కొలతలు వేసి మొదట్లో 3 అడుగులు, చివరలో 14 అడుగుల మేర ఆక్రమణ జరిగిందని తెలిపారు.

రైతు సంఘాలకు బ్యాంకు రుణాలు

తాళ్లూరు (ముండ్లమూరు): రైతు ఉత్పత్తిదారుల సంఘంలో ఉన్న రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి బీ ప్రసాదరావు తెలిపారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో గురువారం ఏడు రైతు గ్రూపులకు రూ.35 లక్షల రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే ప్రథమంగా తాళ్లూరులో రైతుల కోసం బ్యాంకు రుణాలు ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మండలంలో 138 రైతు సంఘాలలో 1,794 మంది రైతులు సభ్యులుగా చేరడం జరిగిందన్నారు. వారిలో 9 నెలలు బ్యాంకులో పొదుపు కట్టిన రైతు సంఘాలకు మొదటిగా రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లలో వ్యవసాయ పెట్టుబడులకు ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం దేవరాజ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి: ఎమ్మెల్యే

దర్శి: ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులకు బాటలు వేయాలని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సూచించారు. దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల ఎస్సీ రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నవధాన్యాల కిట్లను స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో విలేజ్‌పార్క్‌కు శంకుస్థాపన చేశారు. కొర్లమడుగు గ్రామంలో ఓటీఎస్ లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఆయా కార్యక్రమాలలో సర్పంచ్‌లు రాము, సుబ్బారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్, సొసైటీ అధ్యక్షుడు బత్తినేని వెంకటేశ్వర్లు, ఎంటీ మేరీడేటిల్లా, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే సీఎం లక్ష్యం

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

దర్శి: ప్రతి గడపలో సమస్యలన్నీ పరిష్కరించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. దర్శిలోని ఐదో వార్డులో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్ స్తంభాలు కావాలని స్థానికులు అడగడంతో వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సైడు కాలువల నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్య పరిష్కారమే లక్ష్యంగా సీఎం పాలన సాగిస్తున్నారన్నారు. సీఎం ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలంతా గడపగడపలో సమస్యలు తెలుసుకునేందుకు అధికారులతో కలిసి వెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఏం కావాలో, ఏం చేయాలో, ఏం అందించాలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మంచి అవగాహన ఉందన్నారు. అందుకే ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఎంతమంది కలిసి వచ్చినా 175 సీట్లకు 175 సీట్లు వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. అధికారులు కూడా చెప్పిన వెంటనే పనులు పూర్తి చేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. ముందుగా ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, కౌన్సిలర్లు తాళ్లూరి బాబూరావు, మేడం మోహన్‌రెడ్డి, వీసీ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎదురు కోటిరెడ్డి, నాయకులు పుట్ట రవి, గంజి వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎర్రయ్య, హరీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తరెడ్డిపాలెంలో...

దర్శి మండలంలోని కొత్తరెడ్డిపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ నిర్వహించారు. కాలువలు, సిమెంటు రోడ్లు నిర్మించాలని స్థానికులు కోరారు. రోడ్డు, సైడు కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

అడగకుండానే సంక్షేమ పథకాలు



ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి హారతులిస్తున్న మహిళలు

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి: రాష్ట్రంలో అర్హులకు అడగకుండానే పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మూడో సచివాలయం పరిధిలో జేసీఎస్ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలును వివరిస్తూ ప్రజల నుంచి స్పందన రాబట్టారు. 99 శాతం హామీలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి దేశంలో ఇప్పటి వరకు ఒక్క జగన్‌మోహనరెడ్డి మాత్రమేనన్నారు.

చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం

వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి ఘన స్వాగతం పలికారు. మార్కాపురం అడ్డరోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ మోటార్ బైక్ ర్యాలీ ప్రధాన రహదారిలో సాగింది. విశ్వనాథపురంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మేళతాళాలు, డప్పులతో, బాణసంచా కాలుస్తూ కార్యకర్తల జయ జయ నినాదాల మధ్య స్వాగతం పలికారు. అనంతరం గజమాలతో సత్కరించారు. భక్తులు సాయి చిత్రపటాలను అందించారు. అడుగడుగునా పూలు చల్లుతూ, గడప గడపలో హారతులిస్తూ, శాలువాలు, పూలదండలతో ఎమ్మెల్యే కేపీని సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, కొనకనమిట్ల ఎంపీపీ ఎం.మురళి, జెడ్పీటీసీ ఏడుకొండలు, మండల కన్వీనర్ డి.శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ నూర్జహాన్, జేసీఎస్ మండల కన్వీనర్ పేరం సుభాష్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, మండల మాజీ కన్వీనర్ జి.శ్రీనివాసులు, బీసీ సెల్ అధ్యక్షుడు పులిగొర్ల శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు ఆనికాళ్ల ఈశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ కె.నరసింహారావు, యువజన విభాగం అధ్యక్షుడు ఫిరోజ్, శ్రీనిర్మమహేశ్వర దేవస్థానం చైర్మన్ యక్కలి శేషగిరిరావు, గూడూరి వినోద్, ముల్లా జాకీర్, ముల్లా హసన్‌వలి, మస్తాన్ వలి, నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



రాజకీయ నాయకులకు సూచనలిస్తున్న డీఎస్పీ వీరరాఘవరెడ్డి

బేస్తవారిపేట: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు నాయకులు సహకరించాలని మార్కాపురం డీఎస్పీ వీరరాఘవరెడ్డి అన్నారు. మండలంలోని ఖాజీపురం పంచాయతీ వార్డ్ మెంబర్ ఎన్నిక నేపథ్యంలో ఆయన గురువారం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎన్నికల సమయంలో ఏజెంట్‌లు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు పోలింగ్ కేంద్రంలోనే ఉండాలని, సెల్‌ఫోన్‌లకు అనుమతి లేదన్నారు. ఓటర్లకు స్లిప్‌లు ముందు రోజే పంపిణీ చేసుకోవాలని రాజకీయ నాయకులకు సూచనలిచ్చారు. గ్రామంలో పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉందన్నారు. కంభం సీఐ రాజేష్‌కుమార్, ఎస్ఐ మాధవరావు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో 205 మందికి పరీక్షలు

పెద్దదోర్నాల: మండల పరిధి చింతల గిరిజన గూడెంలో గురువారం నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వైద్య శిబిరంలో 205 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఐటీడీఏల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రవీంద్రారెడ్డి ప్రారంభించారు. వైద్య శిబిరంలో ఒంగోలుకు చెందిన కిమ్స్ హాస్పటల్, సాయి వీణ చిల్డ్రన్స్ ఆస్పత్రి వైద్యులు పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించారు. 205 మందికి వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. రక్త హీనత ఉన్న రోగులకు ప్రొటీన్ పౌడర్, ఐరన్ సిరప్‌లు పంపిణీ చేశారు. గర్భిణులకు ఐరన్ సిరప్‌లు పంపిణీ చేశారు. చింతల సర్పంచ్ భూమని వెంకటయ్య, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ కిరణ్‌కుమార్, ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సోమశేఖర్, డాక్టర్ యగ్నిక్, వెంకట్రావ్, హెప్సిబా, ఆరోగ్య మిత్రలు దర్శనం రాంబాబు, మందగిరి చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్ భరత్ భూషణ్, ఐటీడీఏ కో ఆర్డినేటర్ మంతన్న పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టి పెట్టాలి

రాచర్ల: గ్రామాల్లో నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీపీ షేక్ ఖాశింబీ కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సచివాలయాల్లో ప్రభుత్వ సేవలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వివిధ సమస్యలపై సచివాలయాలకు వచ్చే ప్రజలకు న్యాయం చేసి పంపించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో కె.కవితా చౌదరి, తహసీల్దార్ ఎం.దిలీప్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చిన్ని అబ్బాయి, వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్ రఫీక్, గృహనిర్మాణ శాఖ ఏఈ విజయలక్ష్మి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

దర్శి: మండలంలోని బొట్లపాలెం గ్రామంలో గల ఓ రెస్టారెంట్‌లో అక్రమంగా అమ్ముతున్న మద్యం బాటిళ్లను ఎస్సై రామకృష్ణ స్వాధీనం చేసుకున్నారు. 71 బీరు బాటిళ్లు, 182 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

అర్థవీడు (కంభం): ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని ఎంపీపీ మేడూరి వెంకట్రావు సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు తీసుకొచ్చిన సమస్యలను అధికారులు పరిశీలించి వెంటనే పరిశీలించేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందేలా చూడాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జెడ్పీటీసీ చెన్ను విజయ, ఇన్చార్జి ఎంపీడీఓ సాంబశివరావు, తహసీల్దార్ ఉమారాణి, వ్యవసాయాధికారి మహ్మద్ పాల్గొన్నారు.

వీఓఏలతో సమీక్ష సమావేశం

తర్లుపాడు:మండలంలోని వీఓఏలతో మహిళా సమైఖ్య కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఏరియా కో ఆర్డినేటర్ సుధాకర్, ఐబీడీపీఎం కృపారావు, బ్యాంకు లింకేజీ డీపీఎం సుబ్బారావులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీనిధి, ఉన్నతి, సీఐఎఫ్, ఎస్వీఈపీ రుణాలు వందశాతం రికవరీ చేపట్టాలని సూచించారు. మొండిబకాయిలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. మొబైల్ బుక్ కీపింగ్, గ్రేడింగ్, ఎస్‌హెచ్‌జీ మీటింగ్స్ గురించి వారికి వివరించారు.

డిజిటల్ పేమెంట్స్‌తోనే పన్నులు చెల్లించాలి

పెద్దదోర్నాల: పంచాయతీకి సంబంధించి పన్నులు ఇకపై డిజిటల్ పేమెంట్స్‌తోనే చెల్లించాలని పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ సెక్రటరీ మోహనరావు పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గో క్యాష్ లెస్, నో క్యాష్ అనే నినాదంతో నూతన విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. సర్పంచ్ చిత్తూరి హారిక, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్ పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు

ముండ్లమూరు: పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎవరైనా అకారణంగా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని దర్శి డీఎస్పీ అశోక్‌వర్ధనరెడ్డి హెచ్చరించారు. మండలంలోని చింతలపూడి గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ వార్డు ఎన్నికల సందర్భంగా ప్రశాంతంగా ఎవరి ఓటు వారు వినియోగించుకోవాలన్నారు. గొడవలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు సంయమనం పాటించాలన్నారు. అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆయన వెంట సీఐ రామకోటయ్య, ఎస్సై యూవీ కృష్ణయ్య ఉన్నారు.

తాగునీటిని పొదుపుగా వాడాలి

మార్కాపురం: దర్శి, పొదిలి ప్రాంత ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్దన్ ఆలీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో దర్శి, పొదిలి ప్రాంత ప్రజలకు దర్శి దగ్గర ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నుంచి నీరు సరఫరా చేస్తున్నామన్నారు. ఈ ఎస్ఎస్ ట్యాంకును నాగార్జునసాగర్ కుడి కాలువ ద్వారా వచ్చే నీటితో నింపుతున్నామన్నారు. దర్శి నగర పంచాయతీ 46 గ్రామాలు, పొదిలి నగర పంచాయితీ 29 గ్రామాలకు ఎస్ఎస్ ట్యాంకు ద్వారా సాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. దర్శి చెరువులో నీరు అడుగంటి పోవడంతో నీటి లభ్యత తక్కువగా ఉందని, దీంతో మంచినీటి సరఫరాలో అవాంతరాలు వస్తున్నాయన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా తాగునీటి చెరువులు నింపేందుకు కృష్ణానది యాజమాన్య బోర్డు 4.2 టీఎంసీల నీటిని కుడి కాలువకు విడుదల చేసేందుకు అనుమతించిందన్నారు. గత నెల 20 నుంచి ఆగస్టు 15 వరకు 60 శాతం మాత్రమే ఎస్ఎస్ ట్యాంకుకు నీరు నింపామన్నారు. ఈ నీరు 90 రోజులకు మాత్రమే సరిపోతుందన్నారు. నాగార్జునసాగర్ జలాశయం నందు నీటి లభ్యత చాలా తక్కువగా ఉన్నందున తాగునీటి చెరువుల్లో నింపిన నీటిని 3 నుంచి నాలుగు నెలలు జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. నవంబర్ వరకు నీటిని వాడుకోవాలని, దీంతో పూర్తిస్థాయిలో నీటి సరఫరా చేయడం కష్టమని, ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని మర్దన్ ఆలీ సూచించారు.

ఆటో జీపు ఢీ..ఇద్దరికి గాయాలు

మార్కాపురం రూరల్: ఆటో జీపు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. మండలంలోని కొట్టాలపల్లి వద్ద గురువారం ఈ ప్రమాదం జరిగింది. మండలంలోని నరవ నుంచి మార్కాపురానికి వస్తున్న జీపు కొట్టాలపల్లి మూల మలుపు వద్ద ఆటోను ఢీకొంది. సింగపోగు మరియబాబుతో పాటు మరొకరికి గాయాలయ్యాయి. రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు, వైఎస్సార్ సీపీ నేతలు

- ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

రాచర్ల: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. మండలంలోని అనుములపల్లెలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నా గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో కలిగిన లబ్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2020లో ప్రపంచ వ్యాప్తంగా విజృంభించిన కరోనా మహమ్మారి ప్రభావం రాష్ట్రంపై పడి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాల అమలుతో పాటు కరోనాను సమర్థంగా ఎదుర్కొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి ఉన్న తేడా, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించాలన్నారు. మేనిఫెస్టోను ఇంత చిత్తశుద్ధితో అమలు చేసిన ప్రభుత్వాలను మనమెన్నడైనా చూశామా..అని ఎమ్మెల్యే అన్నా ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో గెలవడానికి చంద్రబాబు 600పైగా హామీలు ఇచ్చి.. అధికారంలోకి రాగానే మేనిఫెస్టోనే మాయం చేసిన చరిత్రను ప్రజలు మరిచిపోరన్నారు. ప్రధానమైన పొదుపు రుణాలు, రైతు రుణమాఫీ పేరుతో ఎంతగా వంచించారో ఆ బాధితులకు తెలుసన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీల సభ్యుల కలిసి సంక్షేమ పథకాల నిధులను బొక్కి పేదలకు అన్యాయం చేసిన తీరును గుర్తు చేశారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్న సీఎం జగనన్నకు అండగా ఉండాలని ఎమ్మెల్యే అన్నా కోరారు. సంక్షేమంతో పాటు ప్రజలకు పాలన చేరువ చేయడం కోసం సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే అన్నా పిలుపునిచ్చారు. ఎంపీపీ షేక్ ఖాశింబీ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కె.రంగనాయకులు, అనుములపల్లె సర్పంచ్ రమేష్, జి.నారాయణ, ఎంపీటీసీలు రాజేశ్వరి, సుబ్బారాయుడు, మాజీ సర్పంచ్ వెనుతుర్ల రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ, పగడాల శ్రీరంగం, సూర పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగనన్న మేలు మరువలేం

- ఎమ్మెల్యే కేపీని సన్మానించిన వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది



ఎమ్మెల్యే కేపీని సన్మానిస్తున్న వెలుగు సిబ్బంది

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ క్రాంతి పథంలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలు 23 శాతం పెంచుతూ జీవో నంబర్-64 విడుదల చేశారని, ఆయన మేలు మరిచిపోమని ఏరియా కో ఆర్డినేటర్ సుధాకర్, సీసీలు రమేష్‌బాబు, పిచ్చయ్య అన్నారు. తమ వేతనాలు పెంచడంతో వారు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డిని సన్మానించారు. ఆగస్టు నుంచి జీతాలు పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేశారన్నారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని తెలిపారు. సిబ్బంది మాణిక్యరావు, ఎజ్రా, నాగభూషణం, సాయిలు, మనోకుమారి, స్వామి, సురభయ్య, రాజయ్య, రామయ్య పాల్గొన్నారు.

అమరుల త్యాగ ఫలితమే స్వేచ్ఛ

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి: అమరుల త్యాగ ఫలితంగా స్వేచ్ఛగా, సైనికులు, పోలీసుల త్యాగాల ఫలితంగా ప్రశాంతంగా భూమిపై ఉంటున్నామని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చెప్పారు. నగర పంచాయతీ కమిషనర్ డానియేల్ జోసెఫ్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో గురువారం నా భూమి-నా దేశం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ భావి తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందేలా మనవంతుగా కృషి చేద్దామన్నారు. పుడమి తల్లిని కాపాడుకునేందుకు అవసరమైన పర్యావరణ జాగ్రత్తలన్నీ తీసుకోవటం పౌరుల బాధ్యతన్నారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. ఏఎస్ఎం విజయ ఆధ్వర్యంలో పరిసరాలను పూలు, ముగ్గులతో అలంకరించారు. వారిని ఎమ్మెల్యే కేపీ అభినందించారు. కొనకనమిట్ల ఎంపీపీ ఎం.మురళి, జెడ్పీటీసీ సభ్యుడు ఏడుకొండలు, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు డి.శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్, జేసీఎస్ కన్వీనర్లు జి.చెన్నారెడ్డి, పి.సుభాష్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, ప్రిన్సిపాల్ తారావాణి, సొసైటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అర్హులకు వైఎస్సార్ బీమా వర్తింపజేయాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రవికుమార్

మార్కాపురం: అర్హత కలిగిన ప్రతి పేదవారికి వైఎస్సార్ బీమా పథకాన్ని వర్తింపజేయాలని డీఆర్‌డీఏ పీడీ రవికుమార్ సూచించారు. స్థానిక ఎస్సీ, బీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో మార్కాపురం డివిజన్ పరిధిలోని మండలాల వెల్ఫేర్ అసిస్టెంట్లకు వైఎస్సార్ బీమా పథకంపై డీఎల్‌డీఓ సాయికుమార్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. పీడీ రవికుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో అధికారులు గ్రామాల్లోని మరణాల వివరాలు వెంటనే తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు త్వరగా వైఎస్సార్ బీమా సొమ్ము అందించేలా పనిచేయాలని కోరారు. ప్రతి గ్రామ, వార్డు స్థాయిలో సచివాలయ సిబ్బంది, వలంటీర్ల వ్యవస్థ ద్వారా సమాచారం తెలుసుకునే అవకాశం ఉందన్నారు. మరణించిన వ్యక్తి మృతదేహం ఇంట్లో ఉండగానే మట్టి ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేయాలని కోరారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టిందని, వాటిని అర్హులకు వర్తింపచేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. డీఎల్‌డీఓ సాయికుమార్ మాట్లాడుతూ వెల్ఫేర్ అసిస్టెంట్లు వలంటీర్ల సహకారంతో అర్హత కలిగిన వారిని సకాలంలో గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందించేలా పనిచేయాలని కోరారు. వైఎస్సార్ బీమా డీపీఏ కృష్ణకుమారి, మార్కాపురం డీఆర్‌డీఏ వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం రమేష్‌బాబు, ట్రైనర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే జగనన్న ధ్యేయం



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: రైతు సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పెదఉయ్యాలవాడ-కృష్ణాపురం మధ్యలో రూ.50 లక్షల నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే మద్దిశెట్టి గురువారం శంకుస్థాపన చేశారు. సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఇల్లూరి పెద్ద గాలిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మృతికి గల కారణాలడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే పొదిలి-ఒంగోలు రోడ్డుకు చేరుకోవడానికి రాకపోకలకు ఇబ్బందులు తొలగుతాయని చెప్పారు. రైతులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు కొనసాగించుకోవాలనే ఉద్దేశంతో బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని, రైతులందరూ సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ఎరువులు, పురుగు మందులన్నీ అందజేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాఅచ్చయ్య, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, సర్పంచ్‌లు రాము, మురళీ మోహన్, వైస్ ఎంపీపీ కొరివి ముసలయ్య, నాయకులు రుద్రా వెంకట్రావు, పోతంశెట్టి శివరామయ్య, రత్తయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్



వినతిపత్రం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి: సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు సరైన వేదిక ప్రజాదర్బార్..అని మార్కాపుర ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చెప్పారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశపు హాలులో గురువారం ప్రజాదర్బార్ జరిగింది. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఇచ్చిన వినతులను ఎమ్మెల్యే కేపీ స్వీకరించారు. అప్పటికప్పుడే సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పార్టీ పట్టణ మాజీ కన్వీనర్ షేక్ రబ్బానీ టైలర్స్ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా మంచినీటి సమస్య తక్షణమే పరిష్కరించాలన్నారు. కొనకనమిట్ల ఎంపీపీ ఎం.మురళి, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, నగర పంచాయతీ కమిషనర్ డానియేల్ జోసఫ్, సొసైటీ అధ్యక్షుడు ఆనికాళ్ల ఈశ్వరరెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు నూర్జహాన్, డి.శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ పట్టణ, మండల కన్వీనర్లు జి.చెన్నారెడ్డి, పి.సుభాష్‌రెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కె.సుబ్బారావు, పార్టీ మాజీ మండల కన్వీనర్ జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.